## పాలమూర్ సభలో కొడంగల్‌కు కేసీఆర్ వరాల జల్లు

**-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**



సిఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్, డిసెంబర్4, ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గానికి పాలమూర్ సభలో ముఖ్యమంత్రి కేసి ఆర్ వరాల జల్లు కురిపిండం జరిగిందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. పాలమూర్- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నుండి కొడంగల్ నియోజకవర్గానికి కాలువల నిర్మాణానికి త్వరలోనే టెం డర్లు పిలువడం జరుగుతుందన్నారు. పేదల కోసం నిర్మిస్తున్న డబల్ బెడ్రూం ఇండ్లు గతంలో 3వేలు కేటాయించగా ఇప్పుడు అదనంగా మరో వెయ్యి ఇండ్లను మొత్తం 4వేల ఇండ్లను కెటాయించారు. నియోజకవర్గానికి అదనంగా ఎస్‌డిఎఫ్ నుండి 20 కోట్ల రూపాయాల నిధులను కెటాయించడం జరిగిం దన్నారు.




## మహనీయుల జ్ఞానసభను విజయవంతం చేయాలి



ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను ఆహ్వానిస్తున్న దృశ్యం

**మాడుగుల, డిసెంబర్ 4 ప్రభాతవార్త** ఈ నెల 6వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించే మహనీయుల జ్ఞానసభను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను పలువురు నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. మదుగుల మండలం నాగిళ్లలో నిర్వహించే జ్ఞానసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైస్ ఎంపిపి శంకర్‌నాయక్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సురమల్ల చెన్నయ్య, బరిగెల రాములు, బండెల జగన్, బోరింగ్ శ్రీను, హనుమండ్ల మహేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం

**ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య**



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీపీసీసీ కార్యదర్శి, తదితరులు

**షాబాద్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించి, ఆయన అడుగుజాడల్లో అందరం నడుద్దామని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాషలతో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన కులంలో పుట్టిన అంబేద్కర్ నవ సమాజ స్థాపన కోసం అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా భారత రాజ్యాంగాన్ని రచించారు. 56 దేశాల రాజ్యాంగాన్ని చదివి అత్యుత్తమమైన భారతదేశ రాజ్యాంగాన్ని రచించి అందరి మన్ననలను పొందారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగమిచ్చిన హక్కుతోనే సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో జరగబోయే సమస్యలను సైతం ముందు చూపుతో ఆలోచించి వాటిని పరిష్కరించేందుకు రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి విగ్రహాలను ప్రతి గ్రామంలో ప్రతి వాడలో నెలకొల్పి ఆయనను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉన్నతమైన చదువులు చదివినప్పుడే అణగారిన కులాల నుండి యువత ఎదగగాలరని తెలిపారు. కార్మికుల అభ్యున్నతి కోసం రోజుకు 8గంటల పని, కనీస వేతనం రాజ్యాంగంలో పొందుపర్చిన వ్యక్తి ఆయననేన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిని యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

**డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భావితరాలకు ఆదర్శం**
**టీపీసీసీ కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి**

అంబేద్కర్ భావితాలరకు ఆదర్శమన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నేటి యువత నడిచి నవసమాజాన్ని నిర్మిద్దామన్నారు. కుల వివక్ష నిర్మూలనకు ఆయన కృషి ఎవరు మరువలేదని, కులాలు, మతాలకతీతంగా సమాజాన్ని రూపుదిద్దేవిధంగా ఆయన తీసుకున్న నిర్ణయాలు గొప్పవన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, నాయకులు రాచమల్ల సిద్దేశ్వర్, సున్నపు వసంతం, మాజీ సర్పంచ్ శేఖర్, ఖాజామియా, గ్రామస్థులు ఉన్నారు.

# చేవెళ్ల ఎమ్మెల్యేకు దామరిగిద్ద గుర్తుందా?

**-మా గ్రామానికి ఏమీ చేశారు? శుభోదయంతో ఎం లాభం?**
**-దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా సూటి ప్రశ్న**

**చేవెళ్ళ, డిసెంబరు 4, ప్రభాతవార్త :** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామం గుర్తుందా? ఇప్పటి వరకు మా గ్రామంకు ఏం చేశారు? శుభోదంతో గ్రామాలల్లో ఎం లాభం ఉందంటూ దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా సూటిగా ప్రశ్నంచారు. ఈ నెల 5వ తేదిన దామరిగిద్ద గ్రామంలో శుభోదయం కార్యక్రమం ఉందని, మీ గ్రామానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య వస్తున్నారని, ఉదయం పూజ టీఫిన్‌లు, నీళ్లు అన్ని హోటల్ నుండి వస్తాయి, మీరు ఉండి చూసుకోవాలని చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తాకు అదివారం ఫోన్ చేసి చెప్పారు. దీంతో దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశంగుప్తా మా గ్రామం చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్యకు గుర్తుందా?మా గ్రామంకు ఏం చేశారని వస్తున్నారని, శుభోదయంతో గ్రామాలకు ఎమన్న లాభం జరుగుతుందా? అని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్‌ను ఫోన్‌లో నిలదీశారు. దీంతో సమాదానం చెప్పలేక నీళ్లు నములుతూ పక్కన ఉన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఫోన్ ఇచ్చారు. అ.. హ..సర్పంచ్ సాబ్.. నేను ఏమ్మెల్యే కాలే యాదయ్యను మాట్లాడుతున్న సోమవారం ఉదయం శుభోదయం కార్యక్రమంలో బాగంగా దామరిగిద్ద గ్రామంకు వస్తున్నాం జర చూసుకోమన్నారు. మా గ్రామానికి ఎందుకు వస్తున్నావ్.. ఇపుడు మా దామరిగిద్ద గ్రామం గుర్తుకు వచ్చిందా? నిదుల మంజూరు చేసే ముందు మా గ్రామం గుర్తుకురాలేదా?మీకు ఇప్పటి వరకు మా గ్రామంకు ఎం చేశారు? ఎన్ని నిధులు మంజూరు చేశారు? చెప్పాలి? అధికార పార్టీ సర్పంచ్‌కు నిధులు మంజూరు చేయకుండా నీకు అనుకులంగా ఉన్నా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లకు నిధులు మంజూరు చేసేముందు దామరిగిద్ద గ్రామం గుర్తుకు లేదా?అంటూ నీలదీయడంతో చేసేదేమిలేక పక్కన ఉన్న చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మికి చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య పోన్ ఇచ్చారు. దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశం గుప్తా గారు నేను ఎంపిపి విజయలక్ష్మిని మాట్లాడుతన్న సోమవారం ఉదయం అందరం వస్తున్నాం, శుభోదయంకు ఎమన్న కావాలంటే నాకు చేప్పు నేను ఉన్నాకథా గ్రామం అభివృద్ధికి అంటూ చెప్పారు. ఇప్పటి వరకు ఎలాంటి నిధులను ఎమ్మెల్యే కాలే యాదయ్య మంజూరు చేయకుండా తనపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని, సోంత పార్టీ సర్పంచులకు నిధులు ఇవ్వకుండా ఇతర పార్టీ సర్పంచులకు నిధులు ఇవ్వడంలో అంత్యర్యం ఎంటని దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశం గుప్తా ప్రశ్నించారు. దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశంగుప్తా ఎమో చేప్తున్నారని, చేవెళ్ల ఎంపిపి విజయలక్ష్మి పక్కనే ఉన్న మండల సీనియర్ నాయకుడు రమణారెడ్డికి పోన్ ఇచ్చారు. రేపు శుభోదయం కార్యక్రమం ఉంది, గ్రామంలో ఉండాలని, అన్ని నాకు తెలుసు గ్రామంకు ఎం కావాలన్న ఎంపిపికి,ఏమ్మెల్యేకు చేప్పి చెపిస్తాను. ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయలని సూచించారు. దామరిగిద్దకు నిధులు మంజూరులో వివక్ష చూపిన ఏమ్మెల్యే కాలే యాదయ్య మా గ్రామంకు ఎందుకు వస్తారన్న అంటూ దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశం గుప్తా ప్రశ్నించారు. గ్రామస్తులు ఎమన్న సమస్యలు అడిగితే కాకు సంబందంలేదు మీ ఇష్టం వస్తే రండి నెను కూడ ఊర్లోనే ఉంటానంటూ ఫోన్‌ను దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశంగుప్తా పెట్టేశారు. అదికార పార్టీ నాయకులకు సర్పంచులకు, ఏమ్మెల్యేకు జరిగిన సంభాషణ ఆదివారం మండలంలో చర్చంశానీయంగా మారింది.



మాట్లాడుతున్న యంఆర్‌పిఎస్ నాయకులు

## యంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడిగా మొండి శ్రీనివాస్

**పెద్దేముల్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** యంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడిగా మొండి శ్రీనివాస్ నియామకం అయ్యారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఎంఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున్ మాదిగ అధ్వర్యంలో నిర్వహించిన మండల యంఆర్‌పిఎస్ మండల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా యంఆర్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ళ శివ హజరయ్యారు. ఈ సందర్భంగా కోళ్ళ శివ మాట్లాడుతూ యంఆర్‌పిఎస్‌ను సంస్థాపరంగా బలపరుచుకొని ఎస్‌సి వర్గీకరణ సాధించుకోవడం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జనవరి 6న బెంగుళూరులో నిర్వహించే జాతీయ మహసభను విజయవంతం చేయాలని అన్నారు. పెద్దేముల్ మండల యంఆర్‌పిఎస్ అధ్యక్షుడిగా మంబాపూర్ గ్రామానికి చెందిన మొండి శ్రీనివాస్, ఉపాధ్యాక్షుడిగా కోడి క్రిష్ణ మాదిగ, అధికార ప్రతినిధిగా తింసాన్‌పల్లి క్రిష్ణ, ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్, కార్యదర్శిగా అనిల్‌కుమార్, ప్రచార కార్యదర్శిగా సాయికుమార్, మోహన్, కోశాధికారిగా హరిసూధన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యంఎస్‌పి మండల ఇంచార్జ్ స్వామిదాసు, నాయకులు రవికుమార్, పుష్పలత, గుమ్మడి మలేల్శం, పెద్ద మైసప్ప, దావిద్, రాజు, సాయి, జగదీష్, రాజు,ఎంఆర్‌పిఎస్ నాయకులు గుడిసే గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

**మండల ఆర్ఐ రాజిరెడ్డి**

**పెద్దేముల్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని మండల ఆర్ఐ రాజిరెడ్డి అన్నారు. పెద్దేముల్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఓటరు నమోదు కోసం 46 ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాజిరెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ప్రతి పోలింగ్ స్టేషన్ నందు ఫారం 6 ద్వారా ఓటరు నమోదును, ఫారం 8 ద్వారా పేరు మార్పులు చేసుకోవచ్చని అన్నారు. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాల ద్వారా ఫారం 6లో 142, ఫారం 8 ద్వారా 8 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఇట్టి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏలు బాలయ్య, రాములు పాల్గొన్నారు.



మంబాపూర్‌లో ఓటరు నమోదు దరఖాస్తు స్వీకరిస్తున్న ఆర్ఐ

# సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, డిసెంబర్ 4, (ప్రభాతవార్త) :** పాలమూరు జిల్లాలోని నూతన కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి తరలి వెళుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆదివారం షాద్‌నగర్‌లో ఘన స్వాగతం పలకడానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ బైపాస్‌లోని కేశంపేట చౌరస్తా వద్ద భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. దీంతో నియోజకవర్గంలోని కొందుర్గు, కేశంపేట, కొత్తూరు, నందిగామ, చౌదరిగూడ, ఫరూఖ్‌నగర్ మండలాల నుంచి భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. అంగరంగ వైభవంగా కేసీఆర్ స్వాగతం కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో షాద్‌నగర్ బైపాస్ పూర్తిగా గులాబిమయంగా మారిపోయింది... ఉదయం 10 గంటల నుంచే భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తరలి రావడంతో షాద్‌నగర్ ఏసీపీ కుషాల్కర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పాడకుండా చూసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కాన్వాయ్ 12.45 నిమిషాలకు షాద్‌నగర్‌కు చేరుకున్న తరుణంలో అభిమానులు, కార్యకర్తలు ఒక్కసారిగా కేరింతలు కొడుతూ జై కేసీఆర్, జై అంజన్న అంటు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. భారీగా గులాబీ బెలూన్లు, కాగితాలు గాలిలోకి వదిలి సంబరాలు చేసుకున్నారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ షాద్‌నగర్‌లో అగకుండా వెళ్లిపోవడంతో ఒక్కసారిగా అభిమానులు నిరాశపడ్డారు.

**ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీగా స్వాగత ఏర్పాట్లు**
**సిఎం షాద్‌నగర్‌లో ఆగకుండా వెళ్లిపోయారు**
**నిరాశ పడ్డ అభిమానులు, కార్యకర్తలు**

**నిరాశ పడ్డా అభిమానులు**

మహబూబ్‌నగర్‌లో జరగబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలకు వెళుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ షాద్‌నగర్‌లో అగి అభిమానులకు అభివాదం చేస్తాడు అను కొని భారీగా తరలి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి అగకపోవడంతో నిరాశ పడ్డారు. కనీసం రెండు నిమిషాలైనా అగి ఉండి ఉంటే బాగుండును అనుకుంటూ అభిమానులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**సమయ భావం వల్లే సీఎం ఇక్కడ అగలేదు : ఎమ్మెల్యే.**

ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబ్‌నగర్‌లో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు లేటు అవుతుందనే ఇక్కడ అగలేదని, అందుకు కార్యకర్తలు, అభిమానులు నిరాశ చెందవద్దని స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అభిమానులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రికి భారీగా స్వాగతం పలకడానికి నియోజకవర్గం నుంచి వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు, అభిమానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. సమయ భావం లేకనే ముఖ్యమంత్రి ఆగలేదని ప్రతిఒక్కరు ఈ విషాయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, దేశానికే దిక్సూచిగా నిలబడిన ఘన మన తెలంగాణకు దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట, ఫరూఖ్‌నగర్ ఎంపీపీలు రవీందర్ యాదవ్, ఖాజాఇద్రీస్, కేశంపేట, ఫరూక్‌నగర్ జడ్పీటీసీలు విశాలశ్రావణ్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, మాజీ ఛైర్మన్ విశ్వం, ఆయా మండలాల టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మహిళనాయకురాలు రాజ్యలక్ష్మి, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



సిఎంకు స్వాగతం పలకడానికి భారీగా తరలి వచ్చిన పార్టీ నాయకులు



సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష పదవి కొరకు నామినేషన్ దాఖలు చేస్తున్న కౌన్సిలర్ బి.హరిప్రసాద్‌రావు

## సంస్కృతి టౌన్‌షిప్ వేల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్ల పర్వం షురూ

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 4, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలో సంస్కృతి టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ల పర్వం ఆదివారం ప్రారంభమైంది. ప్రతి రెండు సంవత్సరాల కొకమారు జరిగే ఎన్నికల్లో ఓంటింగ్ ద్వారా అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకుంటారు. ఈ నెల 18 వ తేదిన జరుగనున్న అసోసియేషన్ ఎన్నికలకు సోమవారం నాటితో నామినేషన్ల పర్వం పూర్తి కానుంది. టౌన్‌షిప్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి గాను మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు హరిప్రసాద్ ప్యానెల్ 12 మంది సభ్యులు తమ నామినేషన్లను దాఖలు చేసినట్లు తెలిపారు. కౌన్సిలర్ హరిప్రసాద్‌కు మద్దతుగా పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు బద్దం జగన్‌మోహన్‌రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, ఆకిటి బాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో తెలంగాణ అగ్రగామి

**కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి**



సభకు బయలుదేరి వెలుతున్న మంత్రి మల్లారెడ్డి, టీఆర్ఎస్ నేతలు

**మేడ్చల్, డిసెంబర్ 4. ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ సారద్యంలో తెలంగాణ అన్ని విదాల అభివృద్ధి సాదించి, దేశంలోనె ఆదర్శరాష్ట్రంగా నిలిచిందని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన సీఎం సభకు ఆదివారం మంత్రి మేడ్చల్ నాయకులతో కలిసి కండ్లకోయలోని ఓఆర్ఆర్ జంక్షన్ వద్ద నుంచి బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పేద ప్రజల సంక్షమమే ద్యేయంగా సీఎం కేసీఆర్ పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు ఎక్కడ చూసినా నీరాజనం పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నందారెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, పూడూర్ సర్పంచ్ బాబు యాదవ్, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, నాయకులు భాస్కర్‌యాదవ్, భాగ్యారెడ్డి, రామస్వామి, మధూకర్, శ్రీకాంత్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి

**గౌడవెల్లి సర్పంచ్ సురేందర్ ముదిరాజ్**



నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ సురేందర్ ముదిరాజ్

**మేడ్చల్, డిసెంబర్ 4. ప్రభాతవార్త :** గ్రామాన్ని అన్ని విదాల అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపడమే తన లక్ష్యమని గౌడవెల్లి గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ అన్నాడు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో ఆదివారం అంగన్‌వాడి, కమ్యూనిటి భవణాల నిర్మాణపనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజా అవసరాల మేరకు మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నాడు. ముఖ్యంగా నీటి సరఫరా, వీది లైట్లు ఏర్పాటు చేసి సమస్యలు లేకుండా చూస్తున్నామని తెలిపాడు. అంగన్‌వాడి భవణం, కమ్యూనిటి హల్ నిర్మాణానికి గ్రామ పరిధిలోని హెచ్‌ఎం క్లూస్ కంపనీ యాజమాన్యం రూ. 18 లక్షల విరాళం అందజేస్తున్నారని, వారు ముందుకు వచ్చి సహకారం అందించడం అభినం దనీయమని అన్నాడు. గ్రామాభివృద్ధిలో దాతల సహకారంతో పాటు గ్రామ ప్రజలు తోడ్పాటు అందిం చాలని కోరాడు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు సదానందగౌడ్, సుదర్శన్‌రెడ్డి, గణేష్ యాదవ్, రాజు గౌడ్, అంగన్‌వాడి టీచర్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

**పెద్దేముల్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** మనస్థాపంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని అడ్కిచెర్ల గ్రామానికి చెందిన బోయిని గోపాల్ (21) తనకు పెళ్ళి చేయమని పలుమార్లు తల్లిదండ్రులను కోరాడు. పలుమార్లు కోరిన తనకు పెళ్ళిచేయడం లేదని మనస్థాపంతో ఈ నెల 2న ఇంట్లో ఎవరు లేని సమయంలో ఏదో గుర్తు తెలియని పురుగుల మందు సేవించాడు. అనంతరం తన మిత్రుడికి ఫోన్‌చేసి చెప్పడంతో వారు తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని గాంధి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు ఆదివారం మృతిచెందాడు. మృతుడి తల్లి బోయిని నర్సమ్మ పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రవీందర్‌గౌడ్‌కు నాయకుల సన్మానం

**శంకర్‌పల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, మీర్జాగూడ సర్పంచ్ రవీందర్‌గౌడ్‌ను శంకర్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎండీ జిలానీ పాషా సన్మానించారు.



## ఇంటర్ సొసైటీ లీగ్ బాక్సింగ్ పోటీలలో చిల్కూర్ గురుకులానికి ఛాంపియన్‌షిప్

**మొయినాబాద్, డిసెంబర్ 04, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ గురుకుల బాలుర పాఠశాలకు బాక్సింగ్ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ దక్కించుకున్నారు, తెలంగాణ సాంఘీక సంక్షేమ ఇంటర్ సొసైటీలీగ్ 2022 పోటీలు జరిగాయి, ఈ సంవత్సరం మండలంలోని చిల్కూర్ రెవెన్యూ పరిధిలోని గురుకుల పాఠశాల విద్యార్థులు అండర్ 17 విభాగంలో పాల్గొన్నారు, మొత్తంగా 2022 సొసైటీలీగ్ చిల్కూర్ గురుకులం కైవసం చేసుకుంది, ఈసందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు మాట్లాడుతూ ఈ సంవత్సరం చిల్కూర్ గురుకులానికి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, విద్యార్థులు చదువులతో పాటు ఆటపాటలతో మానసిక ఉల్లాసం కలిగి, ఏకగ్రత, పట్టుదల విద్యార్థులు అలవర్చుకుంటారని తెలిపారు, అనంతరం విద్యార్థులు సాధించిన పథకాలను విద్యార్థులకు బహుకరించి, బాక్సింగ్ కోచ్ శ్రీకాంత్‌ను, విద్యార్థులను అభినందించారు, అండర్ 17 విభాగంలో మూడు గోల్డ్, ఒక సిల్వర్, ఒక బ్రాంజి, పతకము సాధించి చిల్కూర్ గురుకుల విజయకేతనం ఎగరవేసారన్నారు, బి.కె, ప్రదీప్ 46,48 కేజీల విభాగంలో బంగారు పతకం, వి.నవీన్ 51, 54 కిలోల విభాగంలో బంగారు పతకం, ఎస్. విష్ణు వర్ధన్ 54,57 కిలోల విభాగంలో బంగారు పతకం, సాధించారు, పి.శివ 48,51 విభాగంలో రజిత పతకం 57, 60 కిలోల విభాగంలో కె. అశ్విన్ కాంస పతకం సాధించారు, విద్యార్థులు భవిష్యత్‌లో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఉపద్యాయులు విద్యార్థులను అభినందించారు.

## ధర్నాను విజయవంతం చేయండి

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 04,(ప్రభాతవార్త):** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం చేపడుతున్న రైతుదీక్ష ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లెడు చౌదరిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో ధరణి వల్లన రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, రుణమాఫి వంటి అంశాలపై ప్రభుత్వం పై నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ ధర్నా కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నేడు ఎల్కగూడలో విగ్రహాల ప్రతిష్టాపన

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 04,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ గ్రామంలో సోమవారం పలు విగ్రహాల ప్రతీష్ఠపన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ అరుణమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో నూతనంగ నిర్మించిన శ్రీ సీతారాచంద్రస్వామి దేవాలయంలో శివాలయం, నందీశ్వర, అంజనేయస్వామి, నవగ్రహాలు, ధ్వజస్తంభం, బోడ్రాయి, పోచమ్మ, నాగులు విగ్రహాల ప్రతీష్ఠాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు, ప్రజలు హాజరై స్వామి వారిని ధర్శించుకుని కృఫ కఠాక్షాలు పొందాలని కోరారు.

## ప్రారంభమైన రీ బీటి రోడ్డు పనులు


రీ బీటి రోడ్డు పనులు చేస్తున్న వాహనాలు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 04,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు వెల్లే రోడ్డు మొత్తం గుంతల మయంగ మారిన బీటి రోడ్డుకు మరమ్మత్తులు చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజురు చేసింది. దీంతో మండలంలోని లాల్‌పహాడ్ చౌరస్తా నుంచి గుంజల్‌పహడ్ వరకు రీ బీటి రోడ్డు పనులు జరుగుతున్నాయి. చేగిరెడ్డి ఘనాపూర్ చౌరస్తా నుంచి గాలిగూడ గ్రామం వరకు యంత్రాలతో రోడ్డు పనులు జరుగుతున్నాయి. గత కొన్ని రోజుల నుంచి తమ గ్రామాలకు బీటి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎదురు చూసిన ప్రజలకు రోడ్డు పనులు జరుగుతుండడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులు ముమ్మరంగ జరగడం వల్లన ఆయా గ్రామాల వాహన దారులు, ప్రజలు అనందం వ్యక్తం చేస్తున్నారు.

## విశ్వమనవాళిని చల్లంగా చూడాలి

### అయ్యప్పను వేడుకున్న నియోజకవర్గం ఇంచార్జీ వీర్లపల్లి


అయ్యప్ప పూజల్లో పాల్గొన్న వీర్లపల్లి శంకర్ తదితరులు

**నందిగామ డిసెంబర్4,ప్రభాతవార్త :** కొలిచే భక్తుల కొంగు బంగారమై వెలుగొందుతున్న మహిమాన్విత అయ్యప్పస్వామి విశ్వ మానవాళిని చల్లంగా చూడాలని మొక్కుకున్నారు.ఆదివారం నందిగామ మండల కేంద్రంలో కొలువైన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నందిగామ ఎంపిటిసి 1 బండారి చంద్రాపాల్ రెడ్డి స్వాములకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్ని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీర్లపల్లి మాట్లాడుతూ...అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతంగా భావించాలని పేర్కొన్నారు. అయ్యప్ప ఆశీస్సులు అందరికి ఉండాలని విశ్వమానావాళి చల్లంగా ఉండేలా దీవించమని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వీర్లపల్లి శంకర్‌ను ఆలయ కమిటీ నిర్వాహకులు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో బి.కృష్ణ,బి.జంగయ్య గౌడ్,తుమ్మల నర్సింలు, మేక్కొండ కుమార్ గౌడ్,వడ్ల రమేష్,శ్రీను,జర్నలిస్ట్ రవి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

### -ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి

**గజ్వేల్, డిసెంబర్ 4 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో నెలకొన్న ఉద్యోగ, ఉపా ధ్యాయ, విద్యారంగ, నిరుద్యోగుల సమస్య వెంటనే పరిష్కరించాలని ఎంఈ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తనవైఖరి మార్చుకోవాలని, సమాజంలో అన్ని వర్గాలకు ఉపయోగపడేవిధంగా ప్రభుత్వం ఆలోచించాలన్నారు. అన్ని స్థాయిలలో ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టి విద్యారంగాన్ని బలోపేతం చేయాలన్నారు. సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పదమూడు జిల్లాల్లో నిలిచిపోయిన స్పౌస్ బదిలీలు పరిష్కరించి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అన్ని ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్,డిసెంబర్ 4ప్రభాతవార్త** కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపడుతూ త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సంభందిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ఆదివారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో మున్సిపల్ చెర్మెన్ జగదీశ్వర్‌రెడ్డితో కలిసి పర్యటించిన ఆయన ఆయా వార్డుల్లో కొనసాగుతున్న సీసీ రోడ్లు పనులను పరిశీలించారు.సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని,సీసీ రోడ్డు వేసిన తరువాత కనీసం 10 రోజుల పాటు వాటర్‌క్యూరింగ్ చేయాలని పూచించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దౌల్తాబాద్ మండలం తెరాసకు చెందిన నాయకులు నరోత్తంరెడ్డి,కేశవరెడ్డి,కొండగోపాల్,రెడ్డిశ్రీనివాస్‌ల అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్బంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలతో ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్,విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధిః ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి**

పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.కొడంగల్ మండల పరిధిలోని పెద్ద నందిగామ గ్రామానికి చెందిన కె.పద్మమ్మ కుటుంబానికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.1లక్ష ఎల్ఓసీ చెక్కును బాధితకుటుంబ సభ్యులకు ఆదివారం హైద్రాబాద్‌లోని తన స్వగృహంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉంటున్నారని,అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తు ఎల్ఓసీ అందజేయడం జరుగుతుందన్నారు.


ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

## నేడు రైతువేదికలలో ప్రపంచ మృత్తిక దినోత్సవం

### -ఎఓ పద్మావతి

**బొంరాస్‌పేట్,డిసెంబర్4,ప్రభాతవార్త ః** ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవం సందర్భంగా నేడు రైతువేదికలలో వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి పద్మావతి అన్నారు. బొంరాస్‌పేట్,నాగిరెడ్డిపల్లి, రేగడిమైలారం, దుద్యాల్ రైతువేదికలలో ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవం సందర్బంగా డిసెంబర్ 5వ తేదిన వర్క్‌షాప్ చేయబడునని వారు తెలిపారు.ఈ వర్క్‌షాప్‌కు ప్రజాప్రతినిధులు,రైతులు ఆయా గ్రామాలకు సంబంధించిన రైతువేదికలో పాల్గొనాలని ఆమే కోరారు.

## గీతా జయంతి సందర్భంగా గీతా పారాయణం

**కొడంగల్,డిసెంబర్4,ప్రభాతవార్త ః** కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం నాడు గీతా జయంతి పూజలు నిర్వహించారు.ఉదయం 10గం,,లకు దేవాలయంలో గీతా పారాయణం ఘనంగా నిర్వహించి దేవాలయంలో అభిషేక మండపంలో భగవద్గీతకి పూజలు నిర్వహించారు.అనంతరం 18 అధ్యాయాలు గీతా పారాయణం చేశారు.అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.గీతా పారాయణంలో కొడంగల్ హిందూ ధార్మికసేవా సభ్యులు,భక్తులు,ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి పాల్గొన్న జడ్పిటిసి వెంకటేష్

## విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరాలి

**తలకొండపల్లి డిసెంబర్ 4,ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి తమ లక్ష్యలాను సాధించి ఉన్నత శిఖరాలకు చేరాలని జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు.హైదరాబాద్‌లోని సరస్వతి నగర్‌లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో జడ్పిటిసి వెంకటేష్ సహకారంతో నందు ఆర్మి అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత కానిస్టేబుల్ ,ఎస్సై శిక్షణ తీసుకుంటున్న వివిధ జిల్లాల ఆయా గ్రామాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు గత పది రోజుల నుండి పౌషికాహారాన్ని అందిస్తున్నారు.ఆదివారం చివరి రోజు కావడంతో జడ్పిటిసి వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల హాజరై విద్యార్థులకు పలు సూచనలు సలహాలను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా జడ్పిచైర్మన్ ఠాగూర్ బాలసింగ్,వి3 ఛానల్ అధినేత సత్యనారాయణ,మానస క్యాటరింగ్ ,నర్సంపల్లి సర్పంచ్ హనుమాన్ నాయక్,నందు ఆర్మి అకాడమీ చైర్మన్ నందు,టీమ్ ,తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ సర్వేకు సిద్ధం

### -హరివిల్లు రిసార్టు ఫౌండర్ గంగాధర్‌రావు

**వికారాబాద్, డిసెంబర్ 04, ప్రభాతవార్త:** అటవీ శాఖ, రెవె న్యూశాఖ సంయుక్త సర్వే కు తాము సిద్ధంగా ఉన్నామని హరివిల్లు రిసార్ట్ ఫౌండర్ గంగాధర్ రావు స్పష్టం చేశారు. ఆదివారం అనంతగిరిలోని హరివిల్లు రిసార్ట్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదే పదే అటవీశాఖ అధికారులు ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తాము ఏమైనా కబ్జా చేసినట్లు అటవీశాఖ వారు భావిస్తే, జాయింట్ సర్వే నిర్వహించి వారికి భూమి వచ్చినట్లయితే నిరభ్యంతరంగా తీసుకోవచ్చు అని తెలిపారు. గత మూడు రోజుల క్రితం అటవీశాఖ అధికారులు తమకు నోటీసులు ఇచ్చేందుకు వచ్చారని, ఆ నోటీసులలో తన పేరు కాకుండా.. తన భార్య పేరు ఉండటంతో అభ్యంతరం తెలపడం జరిగిందన్నారు. హరివిల్లు రిసార్ట్ ఉన్న భూమి, తన పేరు, తన కుమారుడి పేరుపై ఉందని, హరివిల్లు రిసార్ట్ సైతం తన పేరు మీదనే కొనసాగుతుందని తెలిపారు. అటవీశాఖ అధికారులు తన పేరు మీద నోటీసులు ఇచ్చి ఉంటే స్వీకరించే వాడినని తెలిపారు. అటవీ శాఖ అధికారులు కక్షపూరితంగా వ్యవహరించకుండా, చట్టబద్ధంగా జాయింట్ సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. చట్టాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాల్సిందేనని, తాను చట్టాన్ని గౌరవిస్తానని పేర్కొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు శుభాకాంక్షలు


జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

**యాచారం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికైన వెంకటరమణారెడ్డికి ఆదివారం మండలంలోని మొండిగౌరెల్లి గ్రామశాఖ టిఆర్ఎస్ తరపున హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు బండమీద కృష్ణ మాదిగ, కట్టెల కృష్ణయ్య, దేరంగుల శ్రీనివాస్, కోలన్ జంగారెడ్డి, ఎట్టి లక్ష్మయ్య, తాండ్ర అంబేద్కర్, గజ్జల కృష్ణ, గౌరోజు శ్రీనివాసచారి, బొరిగ యాదయ్య తదితరులు పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైనటువంటి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డిని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి, నందివనపర్తి టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పంది సుధాకర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సింగిల్‌విండో డైరెక్టర్ కొండాపురం శ్రీశైలం, కందికంటి రాందాస్, ముచర్ల వెంకట రమణ, కొంగర భిక్షపతి, యంజాల అంజయ్య, యాదయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఇరుముడి మహోత్సవం


హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**యాచారం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

శ్రీశ్రీశ్రీ కోశగుట్ట వీరాంజనేయస్వామి ఇరుముడి మహోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదే విధంగా నూతన నవగ్రహ ప్రతిష్ఠ, మహాగాయత్రి హోమం కార్యక్రమానికి జ్యోతి హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతి జైపాల్ నాయక్ రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే విధంగా సభావత్ శారద మధుకర్ నాయక్ ప్రతి సంవత్సరం మాదిరిగానే మహా గాయత్రి హోమము నిర్వహించి రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

**దౌల్తాబాద్,డిసెంబర్ 04,ప్రభాతవార్త:** కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోటం మదరప్ప కుమారుడు వివాహానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ చీఫ్,మల్కాజ్‌గిరి ఎంపీ రేవంత్‌రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు బోడివెంకట్‌రెడ్డి,వెంకట్రావు,జంగంవీరన్న,కూర వెంకట్‌రాములు, మాధవరెడ్డి, కొటంకాములు, వెంకట్‌రా ములు,రెడ్యానాయక్, సాయిలు, తిమ్మరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అంజలిగారి మంజుల,ఉప సర్పంచ్ బుగ్గమొల్ల నాగరాణి, కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షులు పొట్టమల్లేష్,యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పొలంసందీప్,జయనరసింహ,నర్సింలు,భాస్కర్,ఎండి సమద పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, డిసెంబర్ 4. ప్రభాతవార్త ః** మేడ్చల్ మండల పరిధి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో ఆదివారం కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ప్రైవేట్ చిన్నపిల్లల ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, పెంటయ్య ముదిరాజ్, బాలరాజు, హేమంత్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు సంజీవగౌడ్, నాయకులు సూరిగౌడ్, రవీందర్‌గౌడ్, వెంకటేష్ ముదిరాజ్, మధు, జనార్ధన్‌రెడ్డి, జగన్ ముదిరాజ్, నర్సింహ యాదవ్ తదిదతరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడిగా కస్తూరి సతీష్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

పద్మశాలీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఉన్నత స్థానం లో ఉండేలా కృషి చేస్తానని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి సతీష్ అన్నారు. పద్మశాలి సంఘం 2022-24 సంవత్సరా నికిగాను జిల్లా కేంద్రంలోని పోపా భవనంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో రెండోసారి ఆయనను జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సతీష్‌కు ఎన్నికల అధికారి దూడ ం అగయ్య చేతుల మీదుగా నియామకం పత్రాన్ని అందుకున్నారు. అనంతరం సతీష్ మాటాడుతూ జిల్లా పద్మశాలి సంఘం అభివృద్ధికి మంత్రి హరీష్‌రావు సహకారంతో ప్రభుత్వ పథకాలు చేనేత కార్మికులకు అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు బూర మల్లేశం, మామిడాల గౌరీమోహన్, జోగు బిక్షపతి,మామిడాల సత్యానందం, తాళ్ల విట్టల్, చేర్యాల వెంకన్న, వైకుంఠం, రమేష్, ముదిగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:**

అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని అదివారం జిల్లా కేంద్రం లోని టిఎన్జీవో భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు కదారి రవి పరిశీకులుగా, ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా విక్రమ్‌రెడ్డిలు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శిగా కర్రోళ్ల వెంకటస్వామిగౌడ్, ఉపాధ్యక్షు లుగా కె.ఉప్పలయ్య, రంగనాథ్, సిహెచ్.చంద్రశేఖర్, కోశాధికారిగా కల్ల పల్లి కృష్ణకుమార్, సంయుక్త కార్యదర్శిగా ప్రభాకర్ కమిటీ సభ్యులుగా సామలేటీ మహేష్, నిషాన్‌గౌడ్, కనకరెడ్డి, హారిక, ప్రేమ్‌నారాయణ, అనిల్‌లను ఏక గ్రీవంగా ఎన్నికున్నారు.


చేవెళ్ల మాజీ సర్పంచ్ మల్గారి నర్సింహారెడ్డి కుమారులు శేఖర్‌రెడ్డి బ్రదర్స్ ఏర్పాటు చేసిన ఎంఎన్ఆర్ ధర్మకాంటను ఆదివారం ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్పిటిసి మర్పల్లి మాలతి, వైస్ ఎంపిపి శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ రంగారెడ్డి, వైఎస్ చైర్మన్ నర్సింలు,మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, సీనియర్ నాయకులు రమణారెడ్డి తదితరులు

(చేవెళ్ల - ప్రభాతవార్త)

## కంప్యూటర్‌పై యువతకు అవగాహన అవసరం

### మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం సూచన



కంప్యూటర్ సెంటర్‌ను ప్రారంభించిన చేవెళ్ళ మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

**చేవెళ్ళ, డిసెంబరు 4, ప్రభాతవార్త**

రోజు రోజుకు సాంకేతికంగా అభివృద్ధి చేందుతున్న తరుణంలో కంప్యూటర్ విద్యపై యువతకు అవగాహన అవసరమని చేవెళ్ళ మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం సూచించారు. అదివారం చేవెళ్ళ మండల కేంద్రంలోని జర్నలిస్టు కాలనీలో ఎస్‌డి సోల్యూషన్స్ కంప్యూటర్ ఇన్టిట్యూట్‌ను చేవెళ్ళ మాజీ ఏమ్మెల్యే కెఎస్ రత్నం ప్రారంభించారు. ఈ సందర్బంగా చేవెళ్ళ మాజీ ఏమ్మెల్యే కెఎస్ రత్నం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కంప్యూటర్‌పై అవగాహన తప్పనిసరిగా మారిం దని, యువత కంప్యూటర్ విద్యపై పట్టు సాధించాలన్నారు. సమాజంలో ప్రతిది కంప్యూటర్‌తో కొనసాగుతందని, ప్రతి ఒక్కరు కంప్యూటర్‌ను నెర్చుకోవాలన్నారు. కంప్యూటర్ విద్యను అభ్యసించిన యువతకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగంపై అదారపడకుండా యువత స్వయం ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలన్నారు. యువత సాంకేతిక విద్యను నెర్యుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద మాజీ సర్పంచ్ రెడ్డిశెట్టి మదుసూదర్‌గుప్తా, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, వార్డు మెంబర్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌కు ఆహ్వాన పత్రిక అందజేత

**హత్నూర డిసెంబరు 4,ప్రభాతవార్త:** హత్నూర మండలం మాధుర గ్రామం పరిధిలోని శ్రీదత్తాత్రేయస్వామి ఉత్సవాలలో పాల్గొన్నాల్సింది గా హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను ఆహ్వానించినట్లు బిజెపి నాయకులు కొలాన్ రవి తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో కలిసి, ఆహ్వానపత్రిక అంజేసినట్లు రవి తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రాజేందర్‌ను శాలువతో సన్మానించినట్లు తెలిపారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**ములుగు, డిసెంబర్ 4 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని 132/33 కెవి తునికిబొల్లారం సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా సోమ వా రం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ములుగు మండలం అంతటా విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ములుగు ఏఈ తెలిపారు.


శివారెడ్డిగూడలో అయ్యప్పపూజ నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి మహాపడిపూజ

**ఘట్‌కేసర్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో ఆదివారం శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజ ఘనంగా జరిగింది. దండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయ-మల్లికార్జునస్వామి దేవాలయ ఆవరణలో శ్రీధర్మశాస్తసేవాసమితి ఆధ్వర్యంలో స్వాములు సామహిక పడి పూజ నిర్వహించారు. సన్నిధానం గురుస్వామి బర్ల అంజనేయులు ఆధ్వర్యంలో జరిపిన పూజకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయం నుంచి శివారెడ్డిగూడ వరకు స్వామి మూర్తిని ఘనంగా ఊరేగించారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కౌన్సిలర్లు కొమ్మిడి అనురాధ, కడుపోల్ల మల్లేశ్, గురుస్వాములు కొంతం నర్సింహ్మారెడ్డి, బండారి జగదీష్, బండారి గణేశ్, మామిండ్ల సత్యనారాయణ, మోచ దామోదర్, అబ్బగోని భానుప్రకాష్, మెరుగు నరేశ్‌గౌడ్ తదితరులు పాల్గొనగా ఘట్‌కేసర్‌కు చెందిన జమీరుద్దిన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం: ఎమ్మెల్యే


చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**యాచారం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన ఎట్టి నాగేంద్రబాబుకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద మంజూరైన రూ. 40 వేల చెక్కును ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు బండమీద కృష్ణ మాదిగ, కట్టెల కృష్ణయ్య, దేరంగుల శ్రీనివాస్, కోలన్ జంగారెడ్డి, ఎట్టి లక్ష్మయ్య, తాండ్ర అంబేద్కర్, కృష్ణ, గౌరోజు శ్రీనివాసచారి, బొరిగ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లవెల్లి కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా అంజయ్య

**యాచారం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జోగు అంజయ్యను ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిక్కి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా రమావత్ దేవ్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా రత్నాల జంగయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్మణి జంగయ్య, ఉపాధ్యక్షుడు వెంకటేష్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లక్ష్మీపతి, డిసిసి ఉపాధ్యక్షుడు అక్బర్, గౌరారం వెంకట్‌రెడ్డి, పటాన్, అఖిల్‌ఖాన్, మల్కీజ్‌గూడ సర్పంచ్ తనయుడు చీర శేఖర్, మేడిపల్లి మాజీ ఎంపిటిసి శ్రీశైలం, విక్రమ్, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.


నియామక పత్రం అందిస్తున్న దృశ్యం

## వంజరి కులాన్ని ఎస్టీలో చేర్చాలి

### రాష్ట్ర వంజరి సంఘం డైరెక్టర్ నవాత్ రాజేంద్రప్రసాద్

**రామాయంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** వంజరి కులాన్ని బీసీ నుండి ఎస్టీలోకి చేర్చాలని రాష్ట్ర వంజరి సంఘం డైరెక్టర్ నవాత్ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం రామాయంపేట వంజరి సంఘంలో కార్యవర్గం, సంఘ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వంజరులు గతంలో ఎస్టీ గ్రూపులో ఉండేవారని, తర్వాత బీసీలోకి మార్చడం జరిగిందన్నారు. వంజరి కులం సమాజంలో వెనుకబడి ఉన్నందున మళ్లీ బీసీ నుండి ఎస్టీలో చేర్చాలని డిమాండ్ చేశారు. సంఘంలో వెనుకబడిన కుటుంబాల వారికి రాష్ట్ర వంజరి సంఘం తరపున ఆర్థిక సాయం చేయబ డుతుందని, మరియు ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు నోటుబుక్కులు అందజేయడం జరుగుతుందని, జనవరిలో కొత్త క్యాలెండర్ కూడా కలదని తెలిపారు. సరిదె వెంకటేష్, నవాత్ మహేష్, సాంగని నాగరాజు, కానుగుంట సతీష్, కాలేరు సంపత్, పటేరు రవీందర్, పటేరు రాము, కాలేరు హరికిషన్‌తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతాజయంతి ఉత్సవాలు

**రామాయంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** పట్టణంలో ఆదివారం గీతా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఉదయం 6.30 నుండి 8.30 వరకు నగర సంకీర్తన, తదుపరి ఉదయం 10 గంటల వరకు 18 అద్యాయాలు గీతా పారాయణం, పూజారి బల్ల రాజయ్య ప్రవచనాలు, సంకీర్తణలతో భజన కార్యక్రమం, అనంతరం హారతి, తీర్థప్రసాద వితరణ జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. కాగా 29 సంవత్సరాలనుండి ప్రతిరోజు ఉదయం 7.30 నుండి 8 గంటల వరకు గీతాపారాయణం, భజన నిత్యం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కూర అంజయ్య, తొడుపునూరి చంద్రమౌళి, పల్లెర్ల రామలింగం, బల్ల రాజయ్య, తొట విఠల్, ఎ.జనార్ధన్, నాతి యాదగిరిగౌడ్, కె. పెంటయ్య, శ్రీనివాస్, మేర నర్సింలు, జి.వెంకటేశం, ఎస్. మాల్లారెడ్డి, మోతుకు లింబాద్రి, గంగం అంజయ్య, కె.విఠల్, పి.వెంకటే శం, టి.వెంకటేశం, డి.సత్యనారాయణ, రామారపు ముత్యాలు సాగర్‌తో పాటు మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

